# ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన

## సందేహాలు - సమాధానాలు / తరచూ అడిగే ప్రశ్నలు

**ప్ర1: ఈ పథకం స్వభావం ఏమిటి ?**

జ: ఇది ఒక సంవత్సర కాలానికి వర్తించే కాల పరిమితి గల జీవిత బీమా పథకం. అయితే దీనిని ప్రతి సంవత్సరం పునరుద్ధరించవచ్చును. ఏ కారణంగా చనిపోయినా ఈ పథకం పరిధిలో జీవిత బీమా వర్తిస్తుంది.

**ప్ర2: ఈ పథకం పరిధిలో లభించే ప్రయోజనాలు ఏమిటి ? చెల్లించ వలసిన వార్షిక ప్రీమియం (చందా) ఎంత?**

జ: బీమా చందాదారు, ఏ కారణంగా చనిపోయినా నామినీకి రూ. 2.00 లక్షలు పరిహారం లభిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రతి సభ్యుడు చెల్లించ వలసిన ప్రీమియం రూ. 330/-.

**ప్ర3: ప్రీమియం ఎలా చెల్లించాలి?**

జ: నమోదు సమయంలో ఖాతాదారు ఎంచుకున్న విధంగా నేరుగా ప్రీమియం సొమ్మును అతని పొదుపు ఖాతా నుంచి ఆటో-డెబిట్ సదుపాయం ద్వారా ఒకే వాయిదాలో వసూలు చేస్తారు. ప్రతి సంవత్సరం ఆటో-డెబిట్‌కు సభ్యులు పథకం అమలులో ఉన్నంతవరకు ఒకేసారి తమ సమ్మతిని తెలియచేయవచ్చును. అయితే పథకం అమలులో అనుభవంలోకి వచ్చే అంశాల ఆధారంగా ప్రతి సంవత్సరం పథకం కూర్పులో అవసరాలకు అనుగుణంగా చేర్పులు, మార్పులు జరగవచ్చును. కాబట్టి ఖాతాదారులు ఈ మార్పులు చేర్పులకు లోబడి ఒకేసారి సమ్మతిని తెలియచేయవచ్చును.

**ప్ర4: ఈ పథకాన్ని అందించేది ఎవరు? నిర్వహించేది ఎవరు?**

జ: ఎల్ ఐ సీ మరియు నిర్ధారిత నియమ నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన ఇతర బీమా సంస్థలు, ప్రాతినిధ్య బ్యాంకు సహకారంతో ఈ పథకాన్ని అందిస్తున్నాయి/నిర్వహిస్తున్నాయి. ప్రాతినిధ్య బ్యాంకు తమ ఖాతాదారులకు ఈ పథకాన్ని అమలుచేసేందుకు ఏ బీమా సంస్థతో అయినా ఒప్పందం కుదుర్చుకోవచ్చును.

**ప్ర5: ఈ పథకంలో సభ్యత్వం తీసుకునేందుకు ఎవరు అర్హులు ?**

జ: ప్రాతినిధ్య బ్యాంకులో పొదుపు ఖాతా ఉన్న 18-50 సంవత్సరాల మధ్య వయస్సులైన ఖాతాదారులు అందరూ ఈ పథకంలో చేరవచ్చును. ఒకే వ్యక్తికి ఒకే బ్యాంకులో లేదా వేర్వేరు బ్యాంకులలో ఒకటి కంటే ఎక్కువ పొదుపు ఖాతాలుంటే, అలాంటి వారు ఒకే బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరవచ్చును.

**ప్ర6: నమోదు విధానం ఏమిటి? ఎంత కాలానికి?**

జ: పథకం ప్రారంభంలో 1, జూన్ 2015 నుంచి 31 మే 2016 వరకు గల కాలానికి, పథకంలో చేరగోరు సభ్యులు 31 మే 2015 నాటికి తమ పేర్లు నమోదు చేసుకుని, 'ఆటో–డెబిట్' (స్వయంచాలిక ఖర్చు)కు ఆమోదం తెలుపవలెను. ఈ గడువు 31 ఆగష్టు, 2015 వరకు పొడిగించడమైనది. దీని తరువాత పథకములో చేరగోరే వారు పూర్తి వార్షిక ప్రీమియం చెల్లించాలి మరియు నిర్ధారిత నమూనాలో ఆరోగ్యంగా ఉన్నట్లు స్వీయ ధృవీకరణ పత్రము సమర్పించవలసి ఉంటుంది. బీమా రక్షణ మాత్రము మిగిలిన కాలానికి మాత్రమే వర్తిస్తుంది.

తొలి సంవత్సరము ముగిసిన తరువాత పథకములో కొనసాగదల్చుకున్న వారు పూర్తి వార్షిక ప్రీమియం వసూలుకు తమ ఖాతాలో ఆటో డెబిట్ చేయుటకు 31 మే నెల లోగా తదుపరి సంవత్సరములకు వర్తించే విధంగా సమ్మతి తెలియచేయవలసి ఉంటుంది. ఈ తేదీ తరువాత ఆలస్యంగా నమోదు చేసుకునే వారు పూర్తి ప్రీమియం చెల్లిస్తూ, ఆరోగ్యంగా ఉన్నట్లు స్వీయ ధృవీకరణ పత్రము సమర్పించవలసి ఉంటుంది.

**ప్ర7: ప్రథమ సంవత్సరంలో పథకంలో చేరలేక పోయిన అర్హులైన వారు, ఆ తదుపరి సంవత్సరాలలో పథకంలో చేరవచ్చునా?**

జ: ఆటోడెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించి స్వీయ ఆరోగ్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించి అర్హులైన వారు తదుపరి సంవత్సరాలలో పథకంలో చేరవచ్చును. అలాగే తదుపరి సంవత్సరాలలో క్రొత్తగా అర్హత పొందిన వారు కూడా తదనుగుణంగా పథకంలో చేరవచ్చును.

**ప్ర8: ఒకసారి పథకంలో చేరి తప్పుకున్న వారు, మళ్ళీ పథకంలో చేరవచ్చునా?**

జ: ఎప్పుడైనా ఏ కారణం చేతనైనా పథకం నుంచి వైదొలగిన వారు, తదుపరి సంవత్సరాలలో ప్రీమియం చెల్లించి, నిర్ణీత నమూనాలో ఆరోగ్యంగా ఉన్నట్లు స్వీయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించి మళ్ళీ తిరిగి సభ్యత్వం పొందవచ్చును.

**ప్ర9: ఈ పథకం మాస్టర్ పాలసీ హోల్డర్ (సమిష్టి పాలసీదారు) ఎవరు?**

జ: పథకం అమలులో ప్రాతినిధ్య బ్యాంకులు మాస్టర్ పాలసీ హెూల్డర్లుగా (సమిష్టి చందాదార్లు) ఉంటాయి. ఈ పథకంలో భాగస్వామ్యంగల ప్రాతినిధ్య బ్యాంకులు ఎల్ఐసీ లేదా ఇతర బీమా సంస్థతో సంప్రదించి సులభమైన, చందాదారులకు అనుకూల నిర్వహణ మరియు క్లెయిమ్ పరిష్కార ప్రక్రియను రూపొందిస్తాయి.

**ప్ర10: సభ్యుని జీవిత బీమా హామీని ఎప్పుడు రద్దు చేయవచ్చును ?**

జ: ఈ క్రింద పేర్కొన్న పరిణామాల ఫలితంగా ఒక సభ్యుని జీవిత బీమా రద్దు అవుతుంది/ లేదా పరిమితులు విధించడం జరుగుతుంది.

1) అప్పటి వరకు పాలసీ వార్షిక ప్రీమియం క్రమంగా చెల్లిస్తున్నట్లయితే 55 సంవత్సరాల (పుట్టిన రోజు సమీప) వయసు వచ్చినప్పుడు (అయితే 50 సంవత్సరముల వయస్సు

నిండిన వారు (క్రొత్తగా పథకంలో చేరుటకు వీలు లేదు).

2) బ్యాంకు ఖాతా మూసి వేసినా లేదా బీమా కొనసాగించడానికి అవసరమైన సొమ్ము ఖాతాలో లేకపోయినా బీమా రద్దవుతుంది.

3) ఈ పథకంలో ఎవరైనా ఖాతాదారు ఎల్ఐసీ లేదా ఇతర బీమా సంస్థలు ఒకటి కన్నా ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా పొరపాటున ప్రీమియం వసూలు చేయుట వలన ఒకటి కన్నా ఎక్కువ పాలసీలు పొందినచో బీమా రక్షణ మొత్తం రు.2.00 లక్షలకు మాత్రం పరిమితం చేయబడుతుంది. అదనంగా వసూలైన ప్రీమియం తిరిగి ఇవ్వబడదు.

**ప్ర11: పథకం అమలులో బీమా సంస్థలు మరియు బ్యాంకుల పాత్ర ఏమిటి?**

జ: 1) ఈ పథకాన్ని భారతీయ జీవిత బీమా సంస్థ మరియు ఇతర బీమా సంస్థలు బ్యాంకుల సహకారంతో నిర్వహిస్తాయి.

2) ఖాతాదారులు ఎంచుకున్న ప్రకారంగా, వారి ఖాతాల నుంచి నిర్ణీత గడువు రోజున లేదా అంతకంటే ముందు ఆటో డెబిట్ విధానంలోవార్షిక ప్రీమియం మొత్తాన్ని వసూలు చేసి, బీమా కంపెనీకి బదిలీ చేయవలసిన బాధ్యత ప్రాతినిధ్య బ్యాంకులపై ఉంటుంది.

3) నిర్ధారిత నమూనాలో నమోదు ఫారం / ఆటో డెబిట్ అధీకృత పత్రం / సమ్మతి మరియు ధృవీకరణ పత్రాలను ప్రాతినిధ్య బ్యాంకు తమ ఖాతాదారుల నుంచి తీసుకుని, తనవద్ద ఉంచుకుంటుంది. క్లెయిమ్ వచ్చినట్లయితే, ఎల్ఐసీ ఇతర బీమా సంస్థలు సదరు పత్రాలను దాఖలు చేయమని బ్యాంకులను కోరవచ్చును. ఈ పత్రాలను ఎప్పుడైనా కోరే హక్కు ఎల్ఐసీ / బీమా సంస్థలకు ఉంటుంది.

**ప్ర12: ప్రీమియంను ఏవిధంగా పంచుతారు?**

జ: 1) ఎల్ఐసీ / బీమా సంస్థకు ఒక్కొక్క సభ్యుడు చెల్లించే వార్షిక ప్రీమియం రూ. 289/-

2) బీసీ / మైక్రో / కార్పొరేట్ / ఏజెంట్ కు చెల్లించే వార్షిక ఖర్చులు : రూ. 30/-

3) ప్రాతినిధ్య బ్యాంకు ఒక్కొక్క సభ్యుని నుంచి తీసుకునే వార్షిక నిర్వహణ వ్యయం రూ. 11/-

**ప్ర13: ఈ పథకం పరిధిలో లభించే బీమా సదుపాయం, ఖాతాదారులకు గల ఇతర బీమా పథకాల ద్వారా లభించే సదుపాయాలకు అదనంగా లభిస్తుందా?**

జ: అవును.

**ప్ర14: సంయుక్త బ్యాంకు ఖాతా ఉన్నవారందరూ ఈ పథకంలో ఆ ఖాతా ద్వారా చేరవచ్చునా?**

జ: సంయుక్త ఖాతాలో ఉన్న వ్యక్తులందరూ అర్హతా ప్రమాణాలను కలిగి ఉంటే, ఈ పథకంలో ఒక్కోవ్యక్తి ఒక ఏడాదికి రూ. 330/- ప్రీమియం చెల్లించి చేరవచ్చు.

**ప్ర15: పిఎంజెజెబివైలో విదేశాలలో ఉండే భారతీయులు ( ఎన్ఆర్ఐలు) చేరవచ్చునా?**

జ: ఈ పథకం నియమనిబంధనలకు లోబడి, భారతదేశంలో ఉన్న ఏ బ్యాంకు శాఖలోనైనా అర్హత కలిగిన ఖాతా ఉన్న ఎన్ఆర్ఐలు పిఎంజెజెబివైలో చేరవచ్చు. అయితే క్లెయిం చెల్లించే పరిస్థితి వస్తే, క్లెయిం ప్రయోజనాన్ని లబ్దిదారు/నామనిర్దిష్ట వ్యక్తికి భారత కరెన్సీలో మాత్రమే క్లెయిం ప్రయోజనాన్ని చెల్లించడం జరుగుతుంది.

**ప్ర16: పిఎంజెజెబివైకి అర్హమైన బ్యాంకు ఖాతాలేవి?**

జ: సంస్థాగత ఖాతాదార్లు తప్ప మిగిలిన బ్యాంకు ఖాతాదార్లు అందరూ పిఎంజెజెబివైలో చేరటానికి అర్హులు.

**ప్ర17: ప్రకృతి వైపరీత్యాల వల్ల అంటే భూకంపము, వరదలు, ప్రకృతి వల్ల కలిగే ఇతర ఇబ్బందుల వల్ల కలిగే మరణం/వికలాంగత్వాలకు పిఎంజెజెబివై వర్తిస్తుందా? ఆత్మహత్యకు/ హత్యకు వర్తిస్తుందా?**

జ: ఏ కారణం చేత మృత్యువు సంభవించినా, పిఎంజెజెబివై ద్వారా బీమా వర్తిస్తుంది.

**ప్ర18: విదేశీ బీమా కంపెనీలతో కలిసి పిఎంజెజెబివై పాలసీలను ఇవ్వడం, సేవలందించడం జరుగుతున్నదా?**

జ: భారతదేశంలో విదేశీ బీమా కంపెనీలు ప్రత్యక్షంగా పని చేయడం లేదు. బీమా చట్టం మరియు ఐఆర్డిఏఐ నిబంధనల ప్రకారం కొన్ని విదేశీ కంపెనీలు భారతీయ కంపెనీలతో కలిసి సంయుక్తంగా పనిచేస్తున్నాయి. ఇటువంటి చోట విదేశీ బీమాదార్ల పెట్టుబడి 49% కన్నా మించదు.

**ప్ర19: ఇతర జీవిత బీమాలలో వలె కాకుండా, పిఎంజెజెబివైలో బీమా చేసిన వ్యక్తి చనిపోతే నామనిర్దిష్ట వ్యక్తి (నామినీ)కి మాత్రమే బీమా ప్రయోజనం చెల్లిస్తారు. దీనిలో పరిపక్వలబ్ధి (మెచూరిటీ బెనిఫిట్)గాని, పరిపక్వం కాకుండా ఉపసంహరించుకుంటే ఇచ్చే లబ్ధి( సరెండర్ వేల్యూ) గాని, ఇతర జీవిత బీమా పాలసీల్లో ఇచ్చిన విధంగా ఎందుకు ఇవ్వరు?**

జ: సభ్యుడు మరణించినప్పుడు మాత్రమే పిఎంజెజెబివై వర్తిస్తుంది. కాబట్టి లబ్ధి నామినీకి మాత్రమే చెందుతుంది. పిఎంజెజెబివై కాల పరిమితి కల బీమా పాలసీ. దీనిలో పెట్టుబడి అంశం లేదు. ఇది మరణానికి మాత్రమే వర్తిస్తుంది. మెచూరిటీ బెనిఫిట్లు, సరెండర్ వేల్యూలు ఉండే జీవిత బీమా పాలసీల కన్నా దీనిలో చెల్లించే ధర చాలా తక్కువ. సమాజంలోని బలహీన వర్గాలకు జీవిత బీమా కల్పించడానికి రూపొందించిన పథకమిది. ఈ ఉద్దేశంతోనే ప్రీమియంను తక్కువగా ఉంచి, పెట్టుబడి అంశం లేకుండా నిర్ధారించారు.

**ప్ర20: బాగా ప్రచారం చేస్తూ ప్రోత్సహిస్తున్న పిఎంజెజెబివై పథకం పెద్ద సంఖ్యలో అమ్ముడవుతూ, భారతదేశ కంపెనీలతో కలిసి ఈ పథకం వర్తింపజేస్తున్న విదేశీ బీమా కంపెనీలకు లాభం బాగా**

**చేకూరుస్తుందా?**

జ: బీమా చట్టంలో చెప్పిన భారతీయ బీమా కంపెనీలు మాత్రమే భారతదేశంలో పని చేస్తాయి. ఆ విధంగా అనుమతించిన బీమా కంపెనీలు 49% మించకుండా వాటా కలిగి భారతీయ కంపెనీలతో సంయుక్తంగా పని చేస్తున్న విదేశీ కంపెనీలు, నిబంధనల ప్రకారము భారతదేశము నందు మాత్రమే వారి నిధులను పెట్టుబడి పెట్టవలెను. విదేశాలలో పెట్టుబడి పెట్టరాదు. పిఎంజెజెబివైలో రిస్కు అంశాలను లెక్కించి, ప్రస్తుత మరణ రేట్లను, ప్రతికూల అంశాలను పరిగణించి ప్రీమియం నిర్ణయించారు. అందువల్ల ఈ పథకం ద్వారా పెద్దగా లాభాలు జమ అయ్యే అవకాశం లేదు.

**ప్ర21: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రభుత్వ సంస్థ అయిన జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) తో అమలు చేయగల సామర్థ్యము ఉన్నప్పుడు పిఎంజెజెబివైని విదేశీ బీమా కంపెనీలతో కలిసి ఎందుకు నిర్వహిస్తున్నారు?**

జ: భారత దేశంలో 24 జీవిత బీమా కంపెనీలున్నాయి. వీటికి భారతదేశంలో వ్యాపారం చేయడానికి ఐఆర్డిఎఐ అనుమతినిచ్చింది. పోటీతత్వము పెంచడానికి, మెరుగైన ధరలో వినియోగదారులకు మంచి సేవలు అందించడానికి ఈ కంపెనీలకు అవకాశం కలిగించారు. పైగా ఇవన్నీ భారతీయ కంపెనీలే. ఒక వేళ వీటిలో విదేశీ భాగస్వామ్యము ఉన్నా వాటి భాగస్వామ్య పెట్టుబడి నిర్దేశించిన 49% మించి ఉండదు. ఐతే ప్రస్తుతం ఎల్ఐసి యే ఈ పథకం అమలు చేస్తున్న ప్రధాన సంస్థ.

**ప్ర22: ఒక వేళ క్లెయింలు చెల్లించని పక్షంలో విదేశీ బీమాదార్లపై భారత దేశంలో చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందా?**

జ: భారతదేశంలో నేరుగా పనిచేసే విదేశీ బీమా కంపెనీలు లేవు. నిబంధనల ప్రకారం 49% పరిమితికి లోబడి పెట్టుబడి ఉన్న విదేశీ కంపెనీలతో భారతీయ కంపెనీలు సంయుక్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. అందువల్ల ఇవి భారతీయ కంపెనీలే. ఇవన్నీ భారతదేశ చట్టాలకు లోబడి పనిచేస్తాయి. ఎలాంటి ఆంక్షలు లేకుండా వీటిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవచ్చు.

**ప్ర23: భవిష్యత్తులో ప్రీమియం రేట్లు పెంచవచ్చు, లేదా కంపెనీలు ఈ పథకాన్ని కొనసాగించకుండా ఆపెయ్యవచ్చు.**

జ: బీమా కూడా ఇతర వ్యాపారాల వంటిదే. భవిష్యత్తులో ప్రీమియం రేటు పెరిగే అవకాశం ఉన్నా, భారతదేశంలో ఉన్న 24 జీవిత బీమా సంస్థల మధ్య ఉన్న పోటీ మూలంగా ప్రీమియం రేటు స్థిరంగానే ఉండే అవకాశము ఉంది. ధర( ప్రీమియం), లాభదాయకత వంటి అంశాలను ముందుగానే పరిగణనలోకి తీసుకుని పిఎంజెజెబివై రూపకల్పన చేయటం మూలంగా, ఈ పథకము ఉపసంహరించుకునే అవకాశము చాలా తక్కువ. ఒక వేళ ఒక కంపెనీ ఉపసంహరించుకున్నా, వేరే కంపెనీలతో కలిసి పథకాన్ని కొనసాగించే అవకాశం బ్యాంకులకు ఉంటుంది.